క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వీరవరం పీహెచ్‌సీలో ఫైలేరియా రోగులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తోట రవి

కిర్లంపూడి: ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ తోట రవి సూచించారు. మండలంలోని వీరవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పి.రవికుమార్ అధ్వర్యంలో శుక్రవారం ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు ఆరోగ్య కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ తోట రవి, తోట గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొని రోగులకు టబ్, మగ్గు, తువ్వాలు, సోప్, లేపనంతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ దోమకాటు వల్ల ఫైలేరియా వ్యాధి సంభవించే అవకాశాలు ఉన్నాయన్నారు. కాళ్లు, చేతులు వాపులు, జ్వరం వంటి లక్షణాలు కనబడితే వెంటనే స్థానిక పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంబటి బుజ్జమ్మ, తోట విష్ణు, తోట వేణు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో ఇంటికే వైద్య సేవలు



అచ్చంపేటలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి సౌమ్యశ్రీ

శంఖవరం: ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజల ఇంటికే వైద్య సేవలు అందుతున్నాయని పి.మల్లాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి సౌమ్యశ్రీ అన్నారు. మండలంలోని అచ్చంపేటలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వైద్య సిబ్బంది మంచానికే పరిమితమైన రోగుల ఇళ్లకు వెళ్లి వైద్యం చేశారు. కౌమార దశలో ఉన్న యువతుల్లో రక్తహీనత నివారణకు ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలకు వెళ్లి చిన్నారులకు వైద్య పరీక్షలు చేసి వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు.

కొనసాగుతున్న వీఆర్‌ఏల దీక్షలు

ఏలేశ్వరం/కిర్లంపూడి/గోకవరం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయాల వద్ద వీఆర్‌ఏలు చేస్తున్న దీక్షలు శుక్రవారం రెండోరోజూ కొనసాగాయి. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు నిరసన తెలిపారు. వీఆర్‌ఏలకు డీఏతో కూడిన వేతనాలు చెల్లించాలని, వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని, కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు దాదాసాహెబ్, పి.రమేష్, సత్యనారాయణ, చంద్రరావు, అర్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

విభజన చట్టంలో హామీలు నెరవేర్చాలి

జగ్గంపేట: రాష్ట్ర విభజన చట్టంలో హామీలను కేంద్రం ఇప్పటివరకూ నెరవేర్చలేదని, తక్షణమే విభజన హామీలను అమలు చేయాలని జైఆంధ్ర జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోరింత అప్పలరాజు డిమాండ్ చేశారు. జగ్గంపేట యూటీఎఫ్ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు చేయవలసిన దానికన్నా ఎక్కువ చేశామని కేంద్ర ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటు అన్నారు. సమావేశంలో జైఆంధ్ర జేఏసీ రాష్ట్ర మహిళా చైర్మన్ అంజనీ రెడ్డి, జైభీమ్ భారత్ పార్టీ నేత సొంగ మధు, సత్యానందం వల్లూరి, ఏలూరు జిల్లా జేఏసీ చైర్మన్ మర్రి పృధ్వీరాజ్, దళిత ప్రజా చైతన్యం కాకినాడ జిల్లా అధ్యక్షుడు గోరంత సుధాకర్, చిలుకోటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ–క్రాప్ నమోదుపై శిక్షణ

కిర్లంపూడి: రబీ పంటలకు సంబంధించి ఈ–క్రాప్ నమోదుపై శుక్రవారం వీఏఏలు, వీర్వోలకు శిక్షణ ఇచ్చారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఈఓ జోకా అమృత ఈ–క్రాప్ నమోదుపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ–క్రాప్ నమోదు చేయడం వల్ల పంట నష్టం, ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్సు, సున్నా వడ్డీ, పంట రుణాలు రైతులకు చేరుతాయన్నారు. రైతులందరూ తమ పంటలకు తప్పనిసరిగా ఈ–క్రాప్ నమోదు చేయించుకోవాలని సూచించారు.

లోన్‌యాప్ మోసాలపై అవగాహన

గండేపల్లి: మండలంలోని సుబ్బాయమ్మపేటలో శుక్రవారం లోన్‌యాప్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వై.గణేష్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏటీఎంల వద్ద నగదు చోరీలు, మోసాలు జరుగుతున్నాయన్నారు. ఎవరైనా ఫోన్ చేసి బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని, మీ అకౌంట్ వివరాలు చెప్పమని అడిగితే చెప్పవద్దన్నారు. రోడ్డు దాటుతున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

సురక్షతో రికార్డు స్థాయిలో లబ్ధి

- ఎమ్మెల్యే పర్వతపూర్ణచంద్రప్రసాద్
- గ్రామాల్లో జోరుగా జగనన్న సురక్ష

ప్రత్తిపాడు రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రికార్డు స్థాయిలో ప్రజలకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని ఒమ్మంగిలో వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చిన బాబు ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ, ఎంపీపీ గోర్ల కాంతి సుధాకర్, ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, ఏపీ సగర కార్పొరేషన్ డైరెక్టర్ జల్దారపు అప్పయ్యమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు గంటా మహాలక్ష్మీరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, సొసైటీ చైర్మన్ కొప్పన గంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఎంతో మేలు జరుగుతోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని లింగంపర్తిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే పలు రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని అర్హులందరికీ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ ప్రేమ్‌సాగర్, తహసీల్దార్ చిన్నారావు, అడపా పార్థసారథి, చిక్కాల లక్ష్మణరావు, యార్లగడ్డ రాజాచౌదరి, చెవల పాపారావు పాల్గొన్నారు.

సురక్షతో ప్రజల వద్దకే పాలన

శంఖవరం: ప్రజల వద్దకే పాలన అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తహసీల్దార్ కె.సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని వేళంగి సచివాలయం వద్ద శుక్రవారం సర్పంచ్ మేకల సుబ్బాయమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు అధికారులు సర్టిఫికెట్లు అందించారు.



ఒమ్మంగిలో లబ్ధిదారుకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్

రౌతులపూడి: మండలంలోని రాజవరంలో శుక్రవారం ఎంపీడీఓ ఎం.గోవింద్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జిగిరెడ్డి రమణమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పథకాలు పొందాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యుడు సోమరౌతు నాని, దిగువశివాడ సర్పంచ్ కె.దేవుడు, వైఎస్సార్ సీపీ నాయుకులు తిరుముల వెంకన్నదొర పాల్గొన్నారు.

గండేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకువచ్చిందని ఎంపీపీ చలగళ్ల దొరబాబు అన్నారు. మండలంలోని పి.నాయకంపల్లిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని లబ్ధిదారులకు ఎంపీపీ సర్టిఫికెట్లు అందజేశారు. వైస్ ఎంపీపీ కుంచె రాజా, సచివాలయాల మండల కన్వీనర్ తాళ్లూరి మధు, గ్రామ సచివాలయ కన్వీనర్ ఎం. పాపారావు, తహసీల్దార్ వీవీ సత్యనారాయణ, ఎంపీడీఓ రామన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు

కిర్లంపూడి: ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడానికే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీపీ తోట రవి అన్నారు. మండలంలోని సింహాద్రిపురంలో శుక్రవారం సర్పంచ్ కాలపురెడ్డి పాపయమ్మ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ ముఖ్య అతిథులు పాల్గొన్నారు. గ్రామంలోని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీటీసీ నంది వెంకన్న, వైఎస్సార్ సీపీ నాయకులు కాశీవిశ్వనాథం, నంది బాలకృష్ణ, వైస్ సర్పంచ్ నంది రాజారావు, గొడుగుల కొండబాబు పాల్గొన్నారు.

జగ్గంపేట: మండలంలోని రామవరం గ్రామ సచివాలయం–2 వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని లబ్ధిదారులకు రాష్ట్ర వైఎస్సార్ సీపీ సేవాదళ్ కార్యదర్శి ఒమ్మి రఘురాం ధ్రువపత్రాలు అందజేశారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు రామన్న దొర, మండల సేవదళ్ అధ్యక్షుడు కిలపర్తి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ప్రత్తిపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ కోరారు. మండలంలోని ఏలూరులో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తుల నుంచి 537 అర్జీలు అందగా వీటిలో 272 అర్జీలను తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ పరిష్కరించి, ధృవీకరణ పత్రాలను అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు దాడిశెట్టి చక్రధర్, నూకాపతి, మాజీ సర్పంచ్ కొట్టేటి రాయుడు పాల్గొన్నారు.

గోకవరం: స్థానిక గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని లబ్ధిదారులకు ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్ పలు రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ కొమరం శ్రావణి, వైఎస్సార్ సీపీ నాయకులు సుంకర వీరబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, నరాలశెట్టి నర్సయ్య పాల్గొన్నారు.

ఎస్.నూరవరంలో ధృవపత్రాల పంపిణీ

తుని రూరల్: మండలంలోని ఎస్.నూరవరంలో సర్పంచ్ చింతనీడి కృష్ణ అధ్యక్షతన శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, జేసీఎస్ ఇన్‌చార్జ్ సకురు నాగేంద్ర నెహ్రూ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతల రమణ లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు శెట్టి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుబ్బారాయుడు పాల్గొన్నారు.

పేద, మధ్య తరగతి ప్రజలకు రక్ష

తొండంగి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జననన్న సురక్ష కార్యక్రమం పేద, మధ్య తరగతి ప్రజలకు రక్షణగా నిలుస్తోందని జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత అన్నారు. మండలంలోని పైడికొండలో శుక్రవారం సర్పంచ్ నరిశే నాగ దుర్గ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని లబ్ధిదారులకు జెడ్పీ వైస్ చైర్మన్ పద్మలత, సర్పంచ్ నాగదుర్గ ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.సుబ్రహ్మణ్యం, ఎంపీడీఓ పసపులేటి సతీష్, వైఎస్సార్ సీపీ మత్స్యకార విభాగం తుని నియోజకవర్గ కన్వీనర్ మేరుగు ఆనంద హరి, పార్టీ నాయకుడు నర్సే తాతయ్యలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పైడికొండలో ధ్రువపత్రాలు అందిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ పద్మలత, సర్పంచ్ నాగదుర్గ



గోకవరంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీవల్లి, జెడ్పీటీసీ శ్రీరంగ



పి.నాయకంపల్లిలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ఉద్యాన పంటల సాగుపై అవగాహన

రౌతులపూడి: మండలంలోని ఎస్ఎస్ పట్నంలో రైతులకు శుక్రవారం ఉద్యాన పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యానవన అధికారి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది మామిడితోటల్లో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. జీడిమామిడిలో ఎండుకొమ్మలు కత్తిరించి చెట్టుకొమ్మలు చిగురించేలా యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. అధికారుల సూచనలు మేరకు మాత్రమే ఎరువులు, పురుగు మందులు వాడాలని రైతులకు సూచించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

రౌతులపూడి: వాహనదారులు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కత్తిపూడి మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. రౌతులపూడి–కొట్టాం రహదారిలో బలరామపురం వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. రికార్డులు సక్రమంగా లేని నాలుగు బస్సులకు రూ.80,000, మరో గూడ్స్ వేహికల్‌కు రూ.60,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ క్వారీ ప్రాంతాల నుంచి రవాణా సాగించే భారీ వాహనాలకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ఓటు నమోదుపై ఇంటింటా సర్వే

రౌతులపూడి: గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బి.భీమారావు సూచించారు. మండలంలోని బలరామపురంలో శుక్రవారం ఓటు నమోదుపై ఇంటింటా సర్వే నిర్వహించారు. తహసీల్దార్, బీఎల్‌ఓలు ప్రజలకు ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. గ్రామంలోని లేని ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలసవెళ్లిన వారి వివరాలు, చనిపోయినవారి వివరాలు నమోదు చేశారు.

నేడు విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

గండేపల్లి: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శనివారం సెమిస్టర్–2 పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తామని ఎంఈఓ కేహెచ్ నాయక్ శుక్రవారం తెలిపారు. ఈ ఏడాది విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందజేశామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల వర్క్‌బుక్స్‌ను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి, తరగతి స్థాయికి కావాల్సిన సామర్థ్యాలు సాధించేలా చూడాలన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



ఒమ్మంగిలో సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న నేత కార్మికులు

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని ఒమ్మంగిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం నేత కార్మికులు క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్ నేతన్న నేస్తం పథకంలో గ్రామంలోని 75 మంది నేత కార్మికులకు లబ్ధి చేకూరింది. దీంతో ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నేత కార్మికులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, ఎంపీపీ గోర్ల కాంతి సుధాకర్, చేనేత సొసైటీ చైర్మన్ గిడుతూరి అబ్బు, రామిశెట్టి బులిరామకృష్ణ, బండారు సత్తిబాబు, గిడుతూరి వెంకటరమణ, బొండి వెంకటరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకూ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్
- లింగంపర్తిలో గడప గడపకూ...

ఏలేశ్వరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని లింగంపర్తిలో శుక్రవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాలుగేళ్లలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఇప్పటికే 98 శాతం ఎన్నికల హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిక్కాల లక్ష్మణరావు, అడపా పార్థసారథి, యార్లగడ్డ రాజాచౌదరి, వడ్డి శ్రీవాస్తవ, గొంతిరెడ్డి సతీష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



లింగంపర్తిలో మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

ఏలేశ్వరం: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని లింగంపర్తిలో శుక్రవారం దివ్యాంగులకు మంజూరైన త్రిచక్ర వాహనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దివ్యాంగుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గంజాయి రవాణాపై ఉక్కుపాదం



తుని రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల లగేజీని తనిఖీ చేస్తున్న రైల్వే పోలీసులు

తుని: గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతామని స్థానిక జీఆర్పీ ఎస్సై షేక్ అబ్దుల్ మారూఫ్ తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో శుక్రవారం జీఆర్పీ, ఆర్పీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. గంజాయి, మహిళల అక్రమ రవాణా, దొంగతనాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అనుమానాస్పదంగా ఉన్న బ్యాగులు, లగేజీ, ప్రయాణికులను తనిఖీ చేశారు. రైలులో ప్రయాణించేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయాల్లో రైల్వే ప్రొటెక్షన్ సిబ్బందిని ఆశ్రయించాలన్నారు. రైల్వేస్టేషన్ ముందు పార్కు చేసిన వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్పీఎఫ్ ఇనస్పెక్టర్ ఎస్.వెంకటస్వామి, కాకినాడ డాగ్ స్క్వాడ్ పాల్గొన్నారు.

డెంగీ నివారణపై అవగాహన



తునిలో ర్యాలీ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

తుని: పట్టణంలోని 10వ వార్డులో ప్రజలకు శుక్రవారం డెంగీ నివారణపై అవగాహన కల్పించారు. డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా మున్సిపల్ సిబ్బంది అవగాహన ర్యాలీ చేశారు. డెంగీ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఇళ్ల మధ్య నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

20 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు

ప్రత్తిపాడు: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారాతో వ్యక్తిని అరెస్టు చేసినట్టు స్థానిక ఎస్ఈబీ సీఐ పి.అశోక్ తెలిపారు. శంఖవరం మండలం కత్తిపూడిలో సారా కలిగి ఉన్న పెదపాటి సింహాద్రిని అరెస్టు చేసినట్టు చెప్పారు.

హైవే వెంబడి షాపుల తనిఖీ

జాతీయ రహదారి వెంబడి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు హైవేపై కత్తిపూడి నుంచి ప్రత్తిపాడు వరకు గల పాన్ షాపులను ఎస్ఈబీ పోలీసులు తనిఖీ చేశారు. స్థానిక ఎస్ఈబీ ఎస్సై బి.శ్రీనివాసరావు, సిబ్బంది రాంబాబు, భద్రరావు, రాజు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి ముద్దాయిల గృహాల సందర్శన

పరివర్తన కార్యక్రమంలో భాగంగా గంజాయి కేసుల్లో పాత ముద్దాయిలుగా ఉన్న వ్యక్తుల గృహాలను శుక్రవారం ఎస్ఈబీ సీఐ పి.అశోక్, సిబ్బంది సందర్శించారు.

మణిపూర్ ఘటనకు నిరసనగా ఆందోళన

ఏలేశ్వరం: మణిపూర్‌లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయడాన్ని సీపీఐ (ఎంఎల్)వినోద్‌మిశ్రా పార్టీ శ్రేణులు ఖండించారు. ఈ ఘటనకు నిరసనగా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కొశిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించడం దారుణమన్నారు. దీనికి కేంద్రం, ఆ రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కందుల వరలక్ష్మి, గూనాపు సాయి, గుర్రం నాగేశ్వరి పాల్గొన్నారు.

ప్రధాని మోదీ బాధ్యత వహించాలి

ప్రత్తిపాడు: మణిపూర్‌లో జరిగిన దారుణమైన ఘటనకు ప్రధాని మోదీ బాధ్యత వహించాలని బీసీ ఐక్య సంఘర్షణ సమితి నియోజకవర్గ కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు అన్నారు. ప్రత్తిపాడులో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మణిపూర్‌లో మూడు నెలలుగా దారుణమైన ఘటనలు జరిగినప్పటికీ ప్రధాని నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన ఘటనకు ప్రధాని మోదీ బాధ్యత వహించాలని కోరారు.



ఏలేశ్వరంలో ఆందోళన చేస్తున్న సీపీఎం (ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ శ్రేణులు

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన

కోటనందూరు: మండలంలోని పాతకొట్టాం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు స్వచ్ఛసర్వేక్షణ్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం విధివిధానాలను ఈఓపీఆర్డీ అరుణ్‌కుమార్ వివరించారు. పిల్లలు స్వచ్ఛత వైపు అడుగులు వేసేలా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల లోపల, బయట పరిసరాలు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి మంచి అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాతకొట్టాంలో ఉపాధ్యాయులతో చర్చిస్తున్న ఈఓపీఆర్డీ అరుణ్‌కుమార్

వలంటీర్లకు వందనం

కదల్లేని వయసులో అండగా...

నా వయస్సు 71 సంవత్సరాలు. వృద్ధాప్యం కారణంగా నేను ఎక్కడికీ వెళ్లలేకపోతున్నాను. కదల్లేని పరిస్థితుల్లో ఉన్న నాకు మా వలంటీర్ వై.సుమత అండగా నిలుస్తోంది. ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయాన్నే పింఛన్ తీసుకువచ్చి ఇస్తోంది. గతంలో పింఛన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు వలంటీర్ వ్యవస్థ కారణంగా ఆ కష్టాలు తప్పాయి. వలంటీర్లు నాలాంటి వృద్ధులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తున్నారు.

– చెప్పుల వెంకయమ్మ, వృద్ధాప్య పింఛన్‌దారు, జగపతినగరం



వెంకయమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సుమత

ఇంటికే ప్రభుత్వ పథకాలు



వలంటీర్ వ్యవస్థ వచ్చాక ఇంటికే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. మా వలంటీర్ దడాల రాజుబాబు ప్రభుత్వం సంక్షేమ పథకాలపై మాకు అవగాహన కల్పిస్తున్నాడు. అర్హత ఉంటే కుటుంబ సభ్యుడిగా తానే అన్ని పత్రాలు పూర్తి చేసి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నాడు. ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే వచ్చి పింఛన్ అందజేయడంతో పాటు అమ్మఒడి, ఆసరా, ఇంటి స్థలం వచ్చేలా కృషి చేశాడు. వలంటీర్ చేస్తున్న సేవలు ఎప్పటికీ మరువలేం.

– సింహాద్రి సుజాత, లబ్ధిదారు, గెద్దనాపల్లి, కిర్లంపూడి మండలం

వనదుర్గ అమ్మవారికి చండీహోమం

అన్నవరం: రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. ఆలయ పండితులు ఉదయం తొమ్మిది గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హోమం ప్రారంభించారు. 11 గంటలకు హోమగుండంలో హోమద్రవ్యాలు సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. 20 మంది భక్తులు రూ.750 చొప్పున టిక్కెట్లు కొనుగోలు చేసి హోమంలో పాల్గొన్నారు.

అమ్మవార్లకు లక్ష కుంకుమార్చన

సత్యదేవుని ప్రధానాలయంలో అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారికి అర్చకులు ఇంద్రగంటి నర్సింహమూర్తి, కోట సుబ్రహ్మణ్యం, వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రుత్విక్కులు లక్ష కుంకుమార్చన నిర్వహించారు. కొండ దిగువన కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అర్చకులు ప్రయాగ రాంబాబు, నర్సింహమూర్తి, దేవులపల్లి ప్రకాష్ తదితరులు లక్ష కుంకుమార్చన నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.



రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి చండీ హోమం నిర్వహిస్తున్న పండితులు

కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

గోకవరం: గ్రామంలోని దేవీచౌక్ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా పండితులు కనకదుర్గమ్మను వెండి, బంగారు ఆభరణాలు, పూలతో సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి ఆలయ అర్చకులు వల్లూరి శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు.



ప్రత్యేక అలంకరణలో గోకవరం దేవీచౌక్ కనకదుర్గమ్మ

అనారోగ్యంతో వీఏఏ మృతి



రాజేశ్వరి (ఫైల్)

కోటనందూరు: మండలంలోని కేఈ చిన్నయ్యపాలెంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (వీఏఏ)గా పని చేస్తున్న పైల రాజేశ్వరీదేవి (30) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. రాజేశ్వరికి 2017లో బీఎస్సీ చదువుతున్న రోజుల్లో బ్లడ్ క్యాన్సర్ వచ్చింది. అప్పటి నుంచి ఆమె చికిత్స పొందుతోంది. తొలినాళ్లలో ఆరు నెలలు తరువాత ప్రతీ మూడు నెలలకొకసారి రక్తమార్పిడి చేయించుకునేది. కాల క్రమంలో వారానికొకసారి రక్తమార్పిడి చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎవరి సహాయం లేకుండా తానే స్వయంగా విశాఖపట్నం ఆసుపత్రికి వెళ్లి రక్తం మార్పిడి చేయించుకుని వచ్చేది. 2019లోనే రాజేశ్వరి మృతి చెందుతుందని వైద్యులు నిర్ధారించారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం చినబొడ్డుపల్లికి చెందిన రాజేశ్వరి కోటనందూరు మండలంలో 2019 అక్టోబరులో ఆర్బీకే ఉద్యోగిగా విధుల్లోకి చేరింది. రాజేశ్వరి తన అనారోగ్యాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా విధి నిర్వహణలో చురుగ్గా ఉండి రైతులకు మెరుగైన సేవలు అందించింది. నాలుగేళ్ల క్రితమే చనిపోవాల్సిన రాజేశ్వరి ఎంతో ధైర్యంతో ముందుకు సాగింది. ఆమె మరణం వ్యవసాయశాఖ సిబ్బందిని శోకసంద్రంలోకి నెట్టేసింది. రాజేశ్వరి మరణవార్త తెలుసుకుని మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యశర్మ, ఈఓపీఆర్డీ అరుణ్‌కుమార్, ఏఈఓ శివకుమారి, వీఏఏలు, వీహెచ్ఏలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.